## ఇష్ట రాజ్యాంగా పోస్టల్ ఉద్యోగులు విధుల నిర్వహణ




ఉరవకొండ, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

ఉరవకొండ తపాల శాఖ ప్రధాన కార్యాలయంలో కొందరు ఉద్యోగులు ఇష్టారాజ్యంగా విధులు నిర్వర్తిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వారు పని వేళలు సరిగా పాటించటం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమశాక్షనా చర్యల్లో భాగంగా రూల్ 14 మేరకు చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం కొందరు జిల్లా తపాలా కార్యాలయం లో పనిచేసే అధికారుల దృష్టికి తెచ్చారు

సోమవారం ఆలస్యంగా లబ్ధిదారులు వేయికళ్లతో ఎదురు చూశారు. పోస్ట్ మాస్టర్ దాకా ఆలస్యంగా విధులకు హాజరు కావడంతో లబ్ధిదారులు మండిపడ్డారు. దీంతో ఎంఆర్పిఎస్ తాలూకా నాయకులు నేను ఒక మధుబాబు మరికొందరు ఆలస్య సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను డిమాండ్ చేశారు.

## జిల్లా పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 57 పిటీషన్లు



అనంతపురం, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు నిర్వహించారు. ప్రజల నుండీ అదనపు ఎస్పీ పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 57 పిటీషన్లు వచ్చాయి. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, కోర్టు మానిటరింగ్ సి.ఐ వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పంట, బంగారం అప్పు తీర్చాలని బ్యాంకర్ ఒత్తిడి

### -ఆందోళనలో అన్నదాత

### - వ్యవధి కోరిన అన్నదాతకు చుక్కెదురు.



ఉరవకొండ, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

బ్యాంకులో తీసుకున్న పంట రుణం, బంగారు అప్పు తక్షణమే తీర్చాలంటూ ఓ బ్యాంకర్ అన్నదాతను వేదనకు ఒత్తిళ్లకు గురి చేస్తున్నారు. వ్యవధి ఇవ్వాలని కోరిన ఆ రైతుకు బ్యాంకర్ చుక్కలు చూపిస్తున్నారంటూ బాధిత రైతు ఓబులేష్ ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత రైతు 'మన జన ప్రగతి' విలేకరితో మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో తాను పంట రుణం పొందానన్నారు. అలాగే ఈ రుణంతో సహా, బంగారంపై అప్పు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది పండించిన పంట ఆశాజనకంగా లేకపోవడంతో పంటపు చెల్లించలేకపోగా తీసుకున్న బంగారు రుణం తీర్చలేక పోయినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే బ్యాంకర్ పదేపదే విసిగిస్తున్నారని తనకు వ్యవధి ఇవ్వాలని కోరినప్పటికీ చుక్కలు చూపిస్తున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఉరవకొండ ప్రాంతం కరువు కాటకాలకు నిలయం. ఇటీవల వామపక్ష పార్టీలు కరువు మండలం గా ప్రకటించాలని కోరుతూ అనేక ఉద్యమాలు చేశారు. కరువు మండలం గా ప్రకటిస్తే రైతులకు ఉరుట కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతకాలం తాను తీసుకున్న రుణాన్ని ఎలాంటి అరమరికలు లేకుండా చెల్లిస్తూ వచ్చినట్లు ఆయన బ్యాంకరు దృష్టికి తెచ్చారు. అన్నదాతల కష్టనష్టాలను అర్థం చేసుకొని జిల్లా రీజినల్ బ్యాంకర్లు వ్యవధిఇస్తే రుణం చెల్లిస్తానని చెప్పారు. అన్నదాతలను ఒత్తిళ్లకు గురి చేస్తే ఆత్మహత్యలే శరణ్యమని బాధిత రైతు ఓబులేష్ తెలిపారు.

## కొనకొండ్ల ప్రభుత్వాసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా మలేరియా సబ్ డివిజన్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి



వజ్రకరూరు, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి సోమవారం కొనకొండ్ల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ల్యాబ్ ను సందర్శించి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. మెడికల్ ఆఫీసర్ ద్వారా ప్రతిరోజు ఓపికి ఎందరు రోగులు వస్తున్నారు వారిలో జ్వర పీడితులు ఎందరు ఉంటున్నారు. రక్త నమూనాలు ల్యాబ్లో ప్రతిరోజు లాబ్ టెక్నీషియన్లు ఎంతమంది సేకరిస్తున్నారు అన్న వివరాలను తెలుసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్లకు తగు సలహాలు సూచనలు అందజేశారు. అనంతరం మధ్యాహ్నం వజ్రకరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ ను సందర్శించి ల్యాబ్ టెక్నీషియన్ లలిత తో చర్చించి, ల్యాబ్ రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ తేజస్వినితో చర్చించి మండల వ్యాప్తంగా ఎన్ని గ్రామాలలో హై రిస్క్ గ్రామాలు కలవనీ వాటి పైన యాక్షన్ ప్లాన్ ఏం తీసుకున్నారు అని అడిగి తెలుసుకున్నారు. వజ్రకరూరు మండల వ్యాప్తంగా ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాల, ప్రైవేట్ పా- ఠశాలల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో ఆల్బెండజోల్ మాత్రలు విద్యార్థిని, విద్యార్థులకు నోటి ద్వారా కోదండరామిరెడ్డి మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, వజ్రకరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ నాగ శంకర్, హెల్త్ అసిస్టెంట్ బాబావలి, సీనియర్ ఎన్ఎంల పద్మావతి, ఆశ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు సహాయ సహకారాలతో కొనకొండ్ల, వజ్రకరూరు మేజర్ గ్రామపంచాయతీలో సీజనల్ వ్యాధుల పైన ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన జాతీయ కీటక చరిత్ర వ్యాధుల నియంత్రణ కార్యక్రమ కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. దోమల నివారణకు కొనకొండ్ల, వజ్రకరూరు గ్రామాలలో కాలువలను గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుల చేత స్పెషల్ డ్రైవ్ కింద పూడికలను తీయించారు.

## రాకెట్ల లో నులిపురుగుల నివారణ దినోత్సవం.



ఉరవకొండ, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో రాకెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ రోజు నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ అల్బెన్డజోల్ మాత్రలు అన్ని అంగన్వాడీ కేంద్రాలు పాఠశాలలు కళాశాలలో 1నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఇస్తారని తద్వారా నులిపురుగుల నిరారించి రక్తహీనత రాకుండా కాపడవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ నాగరంగయ్య హెల్త్ ఎడ్యుటర్ ఎస్ ఎం డి. షఫీ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆరుబయట మలవిసర్జన చేయరాదని, చేతులు తరుచూ సబ్బుతో శుభ్రం చేసుకోవాలి, వారానికోక సారి గోర్లు కాత్తిరించుకోవాలని చెప్పులు ధరించి బయట తిరగాలని సూచించారు.

ఈ రోజు ఆరోగ్య కేంద్ర పరిధిలో95 %మంది విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం షకీలా సైన్స్ టీచర్ గంగ భావాని పిడి చంద్రశేఖర్ ఎం పి హెచ్ ఎస్ స్వర్ణ లత మొదలగువారు పాల్గొన్నారు

## జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమము

అనంతపురం, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ స్థలాలు కబ్జాపై.. ఎమ్మెల్యే దగ్గుపాటి సీరియస్ అయ్యారు. వెంటనే ఆక్రమించిన ప్రాంతంలో సర్వే చేయించి.. మున్సిపల్ స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదుల స్వీకరించారు. అధికారులతో కలిసి ప్రతి ఒక్కరి సమస్య ఓపిగ్గా అడిగి తెలుసుకున్నారు. నగరంలోని సెంట్రల్ పార్క్ స్థలం కబ్జాకు గురైందని కొందరు ఫిర్యాదు చేయగా.. మరికొందరు డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, తాగునీరు వంటి సమస్యల మీద ఫిర్యాదులు చేశారు. వీటన్నింటిపై తక్షణమే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ పార్క్ స్థలం చాలా విలువైనదని.. దీనిని కొందరు ఆక్రమించారని వెంటనే సర్వే చేపట్టి ఆక్రమించిన స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. అలాగే ప్రసన్నాయపల్లి వద్ద ఉన్న 20 ఎకరాల స్థలం ఉందని.. అది కూడా కబ్జాలకు గురైందని. దీనిని కూడా తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. ఆక్రమణలను ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

## ప్రకాష్ రెడ్డి, గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకోండి

### రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక



అనంతపురం, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. అనంతపురం నగరంలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా వారు చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. కనగానపల్లి మండలం గుంతపల్లి గ్రామంలో వ్యక్తిగత కారణాలతో జరిగిన గొడవను రాజకీయం చేస్తూ.. మా కుటుంబంపై విమర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ ఘటనలో రెండు వైపుల వారికి గాయాలయ్యాయని.. దానిని మేము వైసీపీ చేసిన దాడిగా చెప్పలేదన్నారు. గతం నుంచి వారి మధ్య మనస్పర్థలు, వ్యక్తిగత కారణాలతో గొడవ పడితే తెలుగుదేశం పార్టీకి, పరిటాల కుటుంబానికి ఆపాదిస్తారా అంటూ నిలదీశారు. గత ఐదేళ్లలో మీరు ఎన్ని దాడులు చేశారో.. ఎంత మంది మీద అక్రమ కేసులు పెట్టించారో లెక్కే లేదన్నారు. పైగా పోలీసుల గురించి, పోలీస్ వ్యవస్థ గురించి ప్రకాష్ రెడ్డి మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉందన్నారు. పోలీస్ వ్యవస్థతో పాటు అన్ని వ్యవస్థల్ని నాశనం చేయడంతో పాటు వాటిని మీ స్వార్థం కోసం వాడుకున్న సంగతి మర్చిపోయారా అంటూ ప్రశ్నించారు. గోరంట్ల మాధవ్ ఇప్పుడు నిద్రలేచి కబడ్దార్ అంటూ అరుస్తున్నారని సునీత ఫైర్ అయ్యారు. గతంలో మీరు చేసిన వాటి గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత బాగుంటుందన్నారు. సభ్యత, సంస్కారం ఉంది కాబట్టి చెప్పడం లేదన్నారు. గత ఐదేళ్లలో మీరు ఎన్ని అరాచకాలు, దౌర్జన్యాలు చేసినా వాటిని పట్టించుకోకుండా తాము నియోజకవర్గ అభివృద్ధి గురించి మాత్రమే దృష్టి పెట్టామన్నారు. అదే మీరు చేసిన వాటికి ప్రతీకారం తీర్చుకోవాలని ఆలోచన వచ్చినా.. లేదా మీరన్నట్టు రాజకీయంగా చూడాల్సి వస్తే ఆ కథ వేరేలా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో ఆధిపత్యం కోసం ఓ వైపు ప్రకాష్ రెడ్డి, ఇంకో వైపు గోరంట్ల మాధవ్ ప్రాకులాడుతున్నారని.. వారిలో వారికే పొసగక అంతర్గత కలహాలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న సంఘటనలు జరిగితే దానికి రాజకీయాల్ని ఆపాదించుకుంటూ అమాయక కార్యకర్తల్ని పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న గొడవలు జరిగినా వాటిపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా మీరు నోరు అదుపులో పెట్టుకోవాలని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు ....

## వైసిపి నుంచి బిజెపి లోకి పరువులు చేరిక



ధర్మవరం, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణంలోని 30 వార్డు కు చెందిన వైసిపి నేత కుంచపు నారప్ప తన అనుచరులతో కలిసి సోమవారం బిజెపిలో చేరారు మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో

జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ స్వామి నారప్పకు కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించి ఈ సమావేశంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ ధర్మవరం అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజల మద్దతుతో బీజేపీ మరింత బలపడుతోంది. మంత్రిగా ఉన్న సత్య కుమార్ గారు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి, పార్టీలో చేరినందుకు వారికి అభినందనలు తెలిపారు, ధర్మవరం అభివృద్ధిలో అందరూ భాగస్వాములవ్వాలని"సూచించారు. వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన అనేక అవినీతిని మరియు అరాచకాలను నిరసిస్తూ, వారు శుద్ధమైన రాజకీయాలను అనుసరిస్తారని హరీష్ బాబు పేర్కొన్నారు. అనంతరం సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి మాట్లాడుతూ మధ్యప్రదేశ్ హర్యానా తర్వాత 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ గెలవడం జరిగింది అని తెలిపారు. ఢిల్లీలో అనేక స్థానాల్లో దాదాపు 12 స్థానాల్లో మైనార్టీస్ ఎక్కువగా ఉన్నటువంటి స్థానాల్లో ఈరోజు భారతీయ జనతా పార్టీ గెలవగలిగిందని ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా డబల్ ఇంజన్ సర్కార్ అలయన్స్ లో కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తుందని గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో వేల కోట్ల నిధులు దుర్వినియోగం అయ్యాయని పోలవరానికి ఇచ్చిన నిధులన్నీ కావచ్చు లేక హాస్పిటల్ కి కావచ్చు లేక మెడికల్ కాలేజ్ కావచ్చు ఇచ్చిన నిధులన్నీ పక్కదారి మళ్లించారు అని అవన్నీ కూడా వైసీపీ నాయకుల జేబుల్లోకి వెళ్ళాయని జిల్లా ఇంచార్జ్ జిఎం శేఖర్ అన్నారు. తదనంతరం కొత్తగా బీజేపీలో చేరిన నాయకులు సత్య కుమార్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసిన అలాగే పార్టీ కొరకు తమ కృషి ఎల్లప్పుడూ వుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి, మంత్రి కార్యాలయ సిబ్బంది,ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్ర,సాకే ఓబులేసు ,డోల రాజారెడ్డి,రూరల్ అధ్యక్షులు గోట్లూరు చంద్ర,తాడిమర్రి మండల అధ్యక్షుడు దేవర రాము, బత్తలపల్లి అధ్యక్షుడు ఆకులేటి భాస్కర, బిజెపి నాయకురాలు లీలావతి, జింక రామాంజనేయులు, బోయ పెద్దలింగమయ్య బ్రదర్స్, బిజెపి నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్,అంగజల రాజు, బిజెపి మహిళా నాయకురాలు, మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు

## జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమము





పుట్టపర్తి, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమము లో బాగంగా యనుములపల్లి నందలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గౌరవనీయులు పుట్టపర్తి నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీయుత శ్రీమతి పల్లె సింధూర రెడ్డి గారి అద్వర్యములో విధ్యార్తి, విధ్యార్థినులకు నులి పురుగులు నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగినది. నులి పురుగుల నిర్మూలన పై అవగాహన కార్యక్రమము లో బాగంగా పిల్లలు ఆరోగ్యవంతమైన జీవనం కోసం నులి పురుగుల నిర్మూలన ఎంతో అవసరమని, పిల్లలు రక్త హీనత,పోషకాహార లోపం,శారీరక మానసిక ఎదుగుదల లోపాలు నివారించవచ్చునని, నీరసం మరియు ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు విరేచనాలు, బరువు తగ్గడం మొదలగు వాటి బారిన పడకుండా ఉండేదరని తెలియపరచుచు గోళ్ళనుచిన్నవిగా, శుభ్రముగా ఉంచుకొనవలెనని, ఎప్పుడు శుభ్రమైన నీటిని త్రాగవలెనని, ఆహారము పై ఎప్పుడు కప్పి ఉంచవలెనని, కూరగాయలు, పళ్ళ శుభ్రమైన నీటితో కడిగిన తరువాతే ఉపయోగించుకొనవలెనని, ఏదైనా తినకముందు, తిన్న తరువాత,మరుగు దొడ్డి వాడిన తరువాత చేతులు సబ్బుతో శుభ్రము చేసుకోవాలని, పరిసరాలను శుభ్రముగా ఉంచుకొనవలెనని, బయట తిరిగేటప్పుడు బూట్లు/ చెప్పులు ధరించవలెనని,బహిరంగ ప్రదేశాలలో మలావిసర్జన చేయరాదని, ఎప్పుడు మరుగు దొడ్డిని ఉపయోగించి తగు జాగ్రత్తలు పాటించి ఆరోగ్య వంతమైన జీవనము సాగించాలని తెలియపరిచారు, ఈ కార్యక్రమము 1 నుండి 19 సంవత్సరముల వయస్సుగల పిల్లలందరికి అంగనవాడి కేంద్రములలో, అన్ని పాఠశాల యందు, అన్నికళాశాలల యందు, పాటశాలకు వెళ్లకుండా ఉండేవారికి 10.02.2025 మాత్రలు వేయుదరని, పాఠశాలకు ఈ రోజు రాని వారికి 17.02.2025 వ తేదీ మాత్రలు వేయుదరని తెలియపరచడమైనంది. ఈ కార్యక్రమములో శ్రీ సత్య సాయి జిల్లా అధికారి డాక్టర్ నివేదిత , వైద్యాధికార్లు డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ మునీచంద్రిక, డాక్టర్ సౌమ్య, సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్ ఆరోగ్య కార్యకర్తలు పరిమళ,సుహాసిని ఆశా కార్యకర్తలు ముత్యాలమ్మ, శంకరమ్మ,రాధమ్మ పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ శ్రీమతి వి. రత్న ఐపీఎస్ గారి ఆదేశాలతో..

### జిల్లాలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు





పుట్టపర్తి, ఫిబ్రవరి 10 (అనంత ప్రభ)

ఈరోజు జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహనాలు తనిఖీలు చేపట్టారు.

జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం జిల్లా అంతట విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు చేపట్టారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు సూచనలు చేశారు. అదేవిధంగా గ్రామాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు గొడవలకు దూరంగా ఉండాలని, పేకాట , సైబర్ నేరాలు గంజాయి , మత్తు పదార్థాలపై ప్రజలకు కలిగే అనార్థాల గురించి వివరించారు అదేవిధంగా ఎవరైనా పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు తలపెడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు సూచించారు